RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 171 పేజీలు: 08 శనివారం06 డిసెంబర్ 2025





# త్వరలో 40 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు

ప్రజా గొంతుక డెస్క్ పిల్లలను చదివించండి.. మీ పిల్లల చదువుకు కావాల్సిన వసతులు అందించే బాధ్యత తనది అని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత బాగా చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. నర్సంపేట బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎప్పుడు వచ్చినా.. కాకతీయులు, సమ్మక్క- సారక్క, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి కనిపిస్తుందని అన్నారు.




# దేవుడి నిధులు ఆలయానివే

ప్రజా గొంతుక డెస్క్ దేవాలయాల ఆస్తులు, సంపద దేవుడిదేనని శుక్రవారం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. గుడి డబ్బును బ్యాంకుల మనుగడ కోసం వినియోగిచండం ఏమిటని ప్రశ్నించింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను తిరిగి చెల్లించాలంటూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేరళలోని వయనాడ్ జిల్లాలో ఉన్న తిరునెల్లి ఆలయానికి డబ్బులను ఆలయ ట్రస్ట్ స్థానిక సహకార బ్యాంకులలో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసింది.

# ఉగాది నాటికి లక్ష ఇళ్లలో గృహప్రవేశం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 3 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. అయితే వీటిలో కొన్ని స్లాబ్ వరకు రాగా మరికొన్ని వివిధ దశలలో ఉన్నాయి. లక్షకు పైగా ఇళ్లు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. అయితే ఉగాది నాటికి లక్ష ఇళ్లలో గృహప్రవేశాలు జరిగేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవు తుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని తెలియజేశారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు వీలైనంత త్వరగా ఇచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు






# ప్రయాణికులకు బహిరంగ క్షమాపణ

ప్రజా గొంతుక డెస్క్ ప్రయాణికులకు బహిరంగ క్షమాపణ చెబుతూ ఇండిగో ఎయిర్‌లైన్స్ బహిరంగ ప్రకటన విడుదల చేసింది.గత కొన్ని రోజులుగా తమ కస్టమర్లకు ఏర్పడిన అసౌకర్యాన్ని గుర్తించిన ఇండిగో ఎయిర్‌లైన్స్... కార్యకలాపాలను పునరుద్ధరించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని కస్టమర్లకు హామీ ఇచ్చింది. "మేము నిజంగా చింతిస్తున్నాము... మేము పరిస్థితిని చక్కదిద్దేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నాం" అని ఇండిగో ఎయిర్‌లైన్స్ పేర్కొంది.

# సీఎం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం.!



ప్రజా గొంతుక డెస్క్ దానం నాగేందర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా.. ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికల బరిలో నిలిచినట్లు చెప్పుకొచ్చారు.ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ దగ్గర రాజీనామాకు సమయం కోరిన నేపథ్యంలో... స్పీకర్ గడ్డం ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.



# పార్టీ బలోపేతం కార్యకర్త బాధ్యత...

ప్రజా గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. పార్టీ బలోపేతంపై కలసికట్టుగా అందరం ముందుకెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు వల్లే రాష్ట్రానికి కావాల్సినవి సాధించుకుంటున్నామన్నారు. పవనన్న చెప్పినట్లుగా రాబోయే 15 ఏళ్లు మనం కలసి ఉండాలని ఆకాంక్షించారు. చిన్నచిన్న సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని మంత్రి లోకేశ్ పిలుపు నిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం06
డిసెంబర్ 2025



# కొండాపూర్‌గ్రామ ప్రజలకు

గుగులోతు దేవేందర్ అను నేను మీ సేవలో నిలబడటానికి సర్పంచిగా పోటీ చేస్తున్నాను చిల్పూర్ మండలం ప్రజా గొంతుక దినపత్రిక రిపోర్టర్ జి రమేష్ నాయక్ డిసెంబర్ 05 మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి పారదర్శకమైన నిజాయితీతో కూడిన పాలనా అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నా నా ప్రధాన ఐదు హామీలు శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన పల్లె ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం పారిశుధ్యనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దోమలు ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణం నిర్మించడం ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునిరు ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన శుభ్రమైన త్రాగునిరు సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చెయ్యడం వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం పక్క రోడ్లు రవాణా గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత మట్టి రోడ్లను కూడా సీమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చెయ్యడం రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టడం విద్య మరియు యువత సాధికారత ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు డిజిటల్ తరగతి గదులుఏర్పాటు చేయించి నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం యువత కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలనుఏర్పాటు చేసి ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం పారదర్శక పాలన డబ్బు దుర్వినియోగం ఉండదు ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడడం గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం నన్ను గెలిపిస్తే కేవలం పాలకుడిగా కాకుండా మీలో ఒకడిగా మీ సేవకుడిగా ఉంటానని మనసూర్తిగా హామీ ఇస్తున్నాను మీ ఆశీస్సులు ఒక్కసారి నాపై నమ్మకం పెట్టి రాబోతున్న ఎలక్షన్లో బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుతూ మీ దేవేందర్ నాయక్

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకుందాం

బీసీ సమాజ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు అయ్యేలా బీసీల సత్తా చాటాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేడ్ల శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మైదానంలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో మాట్లాడుతూ బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రాష్ట్ర వ్యాప్తంగా 17 శాతం మంచిర్యాల్ జిల్లాలో ఏడు శాతం ఇవ్వడాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది మొత్తం 306 పంచాయితీ లకు గాను 23 బీసీలకు కేటాయించడం అంటే గ్రామస్థాయిలో బీసీలను రాజకీయంగా అణచివేయడమే తప్ప మరొకటి కాదని అన్నారు జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని అన్నారు ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి



తీసుకొచ్చి జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టె విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తా ఉన్నాం చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి మీ నాయకుడు రాహుల్ గాంధీతో మాట్లాడి పార్లమెంటు సమావేశాలను అడ్డుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది ఈ రాష్ట్రంలో బీసీలకు న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సాధ్యమవుతాయని తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే తప్ప బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని గ్రామ సర్పంచులుగా గెలవడానికి కంకణబద్ధులై పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పూదారి కుమార్. బీసీ సమాజ్ జిల్లా నాయకులు వేముల కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, బీసీ సమాజ్ నాయకులు ఆడెపు సురేష్, తాటిపాముల సమ్మయ్య ఎనగందుల వెంకటేష్ గాజుల సంపత్,చల్ల శ్రీనివాస్, పూదరి కుమార్, వెయ్యికండ్ల శ్రీకాంత్, సూర్య కిరణ్, గుజ్జేటి నరేష్, పూదరి కృష?, పొట్లబత్తిని రాజేష్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# 80 లక్షలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే



ప్రజా గొంతుక కూకట్ పల్లి ప్రతినిధి కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్లోని గోపాల్ నగర్ లోని శుక్రవారం ఉదయం 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు తో పాటు డివిజన్ కార్పొరేట ర్ మందాడి శ్రీనివాస్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది ఏళ్ళ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గంలోని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని.. ఎక్కడికి అక్కడ బీటీ రోడ్లు సిసి రోడ్లు.. ఓపెన్ జిమ్ము పార్కులు, ఇండోర్ స్టేడియంలు,అండర్పాస్ బ్రిడ్జిలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేశారు.. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరైన పనులు కూడా పెండింగ్లో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# మహిళల రక్షణపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి.షీ టీమ్ మీకు అండ గా ఉంది: ఎస్ ఐ ఉషారాణి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం శుక్రవారం మంచిర్యాల షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి ఆధ్వర్యంలో రేవలేషన్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత, బాలికల రక్షణ, వేధింపుల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్ టిజింగ్, సోషల్ మీడియాలో వేదింపులు, అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్ పోలీసులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. అత్యవసర సమయం లి డయాల్ 100/112, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు, వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీ టీమ్కు నెంబర్ 6303823700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ 8712659385 సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని, అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించ కూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం. ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మంచిర్యాల ,షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత,శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కరస్పాండెంట్ విషు?వర్ధన్ ,స్కూల్ టీచర్లు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వంగవీడు గ్రామంలో ప్రసార కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సిద్దిపోగు ప్రసాద్ మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రసార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వారి పార్టీ గుర్తులు చూపిస్తూ వారికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో అధికార పార్టీని గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. వారు వెళ్లిన ప్రతి చోట ఓటర్లు వారికి అనుకూలంగా స్పందించారు. దీనిని బట్టి గ్రామంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తధ్యమని తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఐలూరి జనార్ధన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# “పందుల బెడద వలన పంట నష్టం నివారణ చర్యలు చేపట్టాలని వినతి”

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్/ రమాపతి రావు రాయికల్ పట్టణంలో తీవ్ర పందుల బెడద వలన పట్టణ సమీప రైతుల పంటలకు జరుగుతున్న నష్టం గురించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని శుక్రవారం రోజున శివాజీ గోనె కాపురెడ్డి రైతు సంఘం నాయకులు రాయికల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మేనేజర్ వెంకట్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా గోనె కాపు రెడ్డి సంఘం రాయికల్ పట్టణ అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరాయికల్ పట్టణ శివారు ప్రాంతంలో గల రైతుల వ్యవసాయ పంట పొలాల్లోకి పందులు చొరబడి నాటిన పంటల విత్తనాలను మరియు పంట మొక్కలకు తీవ్ర నష్టం చేస్తున్నయని దీనిని నివారించుటకు గాను స్థానిక పందుల పెంపకం దారుల పైన తగు చర్యలు తీసుకుంటూ, రైతుల యొక్క పంటలను కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మోటాకాడి లింగారెడ్డి, కుర్మ మహిపాల్ రెడ్డి, మోటకాడి నరేందర్ రెడ్డి ,బోడ్గం ముత్యం రాజు ,దమ్మ గంగారెడ్డి, కొయ్యడి జయపాల్ రెడ్డి, లక్కడి శ్రీనివాసరెడ్డి, పడగెల కిషోర్ రెడ్డి ,పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.



# ధర్మసాగర్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల కేంద్రంలోని కళాశాలలో ఇటీవలి కాలంలో విస్తరిస్తున్న సైబర్ నేరాల ప్రమాదాలను గుర్తించి, విద్యార్థుల్లో అప్రమత్తత పెంపునకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ఎస్సై షేక్ జానీ పాషా విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ భద్రత, వ్యక్తిగత డేటా రక్షణ వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనాథ్, రవికుమార్, రాజు, బాహవి, కళాశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా వంగాల బాల్ నరసయ్య వర్ధంతి కార్యక్రమం

వలిగొండ డిసెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వంగాల బాల నరసయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి బాల నరసయ్య కుమారుడు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వంగాల వాసు పైల రాజవర్ధన్ రెడ్డి వంగాల రోహిత్కొమురెల్లి సంజీవరెడ్డి మొగుళ్ళ శ్రీనివాస్పలుసం రమేష్ తుమ్మల వెంకట్ రెడ్డి ముద్దసాని కిరణ్ రెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి పడమటి మమతశ్రీధర్ రెడ్డికీసర్ల సత్తిరెడ్డి వంగాల బిక్షపతి వరికుప్పల మల్లేశం వలమల్ల కృష? సురకంటి వెంకట్ రెడ్డి కాసుల కృష? ఢిల్లీ మల్లారెడ్డి నరసింహా జోగు అంజయ్య గంగాపురం హరీ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పరికి చెరువును పరిశీలించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 05 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ మహాదేవపురం ప్రాంతంలో 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన పరికి చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువైన పరికి చెరువును పరిశీలించామని,ఈ చెరువు 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందన్నారు.చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని,కానీ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారన్నారు. దీనిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు. ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని,ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారు అని ప్రశ్నించారు.ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసిందని అర్థమైతుందన్నారు. హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదు అన్నారు.ఆయన అండదండలతోనే చెరువు కబ్జా జరిగిందన్నారు.ఇప్పుడు నిర్మాణంలో ఉన్న చాలా ఇళ్లు ఎఫ్టీఎల్ లోనే కడుతున్నారనిహైడ్రా కమిషనర్ వాటిని కూల్చేయాలని,పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలి. పరికి చెరువును హైడ్రా కమిషనర్ కాపాడాలని కోరుతున్నానని,ఈ చుట్టు పక్కల అపార్ట్ మెంట్స్ ఉన్నాయని, వాటికి పార్క్ స్థలాన్ని రియల్ ఎస్టేట్ ఇవ్వాల్సి ఉంటుందని,మున్సిపల్ కు ఇవ్వాల్సిన గిఫ్ట్ డీడీని కూడా వాయిలేట్ చేస్తున్నారన్నారు.అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదనిరియల్ ఎస్టేట్ మాఫియాతో ఎందుకు అంత అండర్ స్టాండింగ్ ఉందో చెప్పాలన్నారు.పరికిచెరువు కాపాడటంలో నేను ముందుంటానని,హైడ్రా కమిషనర్ ను పరికి చెరువును కాపాడాలని కోరుతున్నానన్నారు.




# ధర్మసాగర్ పిహెచ్సీలో కుటుంబ నియంత్రణ వారోత్సవం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో (పిహెచ్సీ) కుటుంబ నియంత్రణ వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా మొత్తం 27 వ్యాసెక్టమీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డా. అల్లం అప్పయ్య ప్రారంభించారు. అనంతరం శస్త్రచికిత్స నిపుణులు డా. శ్రీ క ృషా?రావు, మండల వైద్యాధికారి డా. అరుణ, పల్లె డాక్టర్లు డా. అలేఖ్య, డా. పుట్ట మహేందర్ రావు శస్త్రచికిత్సలను పర్యవేక్షించారు.కార్యక్రమం సజావుగా సాగేందుకు సీనియర్ అసిస్టెంట్ రాధిక, సూపర్వైజర్లు కె. రామ్మోహన్ రావు, సులోచన, ప్రసన్న కుమారి, స్టాఫ్ నర్సులు సునీత, సుప్రియా, ఫార్మసిస్టులు శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ అజీముద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎనేంలు, ఆశా కార్యకర్తలు అంకితభావంతో సేవలు అందించారు.శస్త్రచికిత్స అనంతరం ప్రతి పేషెంట్‌కు అవసరమైన మందులు, అలాగే అనుసరించాల్సిన వైద్య సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు....

# గ్రామ సేవకునిగా పనిచేస్తా నన్ను ఆశీర్వదించండి.



వలిగొండ డిసెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పేద కుటుంబానికి చెందిన నిరుపేద వ్యక్తినీ కన్నతల్లి ఊరు రుణం తీరుస్తా అని ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి చూడండి అని నేను మీ నాయకుడిని కాదు మీ సేవకుని అని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు



# నామినేషన్ వేసిన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీమిడి ప్రదీప్ జి

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ( మితపక్షాలు ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి మరియు వార్డ్ సభ్యులుగా, నామినేషన్ దాఖలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,లింగోటం గ్రామ ఇన్చార్జులు మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ మల్గే మల్లేష్,మరియు లింగోటం గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.



# తోమాలపల్లి ఎస్సీ కాలనీలో

అంబేద్కర్ విగ్రహానికి రకరకాల పువ్వులతో పూలమాలలు వేసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు మండలం తోమాలపల్లి లో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూలమాలలు వేసి పూజను నిర్వహించి, కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ నామినేషన్ వేయడానికి ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్యం, ఉమేష్ గౌడ్, రామన్ గౌడ్, శ్యాంసుందర్, శ్రీనివాసులు, అశోక్, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, ఊరు ప్రజలు పాల్గొన్నారు.



# ఇంటింటా తిరిగి ఓటు కోరుతున్నా కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ కిమని

ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక రిపోర్టర్ జీ రమేష్ నాయక్డిసెంబర్05స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ కొండాపూర్ గ్రామ పరిధి ఎన్నికల సందడి ఉపందుకుంది గ్రామాల్లో అభ్యర్థులు ఓటర్లను కలుసుకుంటూ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు ఈ క్రమంలో కొండాపూర్ గ్రామంలో



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోతు కిమని నాయక్ తన బ ృందంతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు గ్రామంలో ప్రతి వీధిలో ప్రతి ఓటర్ ను వ్యక్తిగతంగా పలకరిస్తూ బానోత్ కిమని తనకు కేటాయించిన కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలంటూ కోరారు అలాగే తన ప్యానల్లో పోటీ చేస్తున్న వార్డ్ సభ్యులు కూడా అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించంచారు గ్రామ అభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేస్తాను కొండాపూర్ గ్రామంను ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అని అని సర్పంచ్ అభ్యర్థి బానోత్ కిమని మాట్లాడుతూ తెలిపారు అభివ ృద్ధి పనులను వేగవంతం చెయ్యడంలో ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తన తన ప్యానల్ సభ్యుల నాయకులు గ్రామ పెద్దలు యువకులు మహిళా ఓటర్లు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాలఅభివ ృద్ధికాంగ్రెస్, పార్టీతోనేసాధ్యమంటూ

కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగాపురంగ్రామయువకులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లాజోగులాంబగద్వాలజిల్లాఅలంపపురంనియోజకవర్గంఇటిక్యాలమండలంచాగాపురంగ్రామ సర్పంచ్,స్వతంత్రఅభ్యర్థిగా పోటీచేసినబుస్కలి సావిత్రమ్మభర్తపరశురాముడు మరియు గ్రామ క ృషి యువజన సంఘ సభ్యులు70మందిచాగాపురంగ్రామఎంపీటీసీసభ్యులుచెన్నిపాటిరాముడు,మాజీఎంపిటిసి,సభ్యులుగొర్లనరసింహులుఆధ్వర్యంలోగురువారంశాంతినగర్,లోనికాంగ్రెస్,పార్టీకార్యాలయంలోవ రాజీఎమ్మెల్యే,ఏఐసీసీకార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సమక్షంలోకాంగ్రెస్,పార్టీలోచేరడం జరిగింది.వారందరికీ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీకార్యదర్శిడాక్టర్ఎస్.ఏ.సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షుడు రుక్మాంగదరెడ్డిపార్టీగ్రామ కమిటీసభ్యులుగొల్లవెంకటస్వామి,చాందు,చాకలి,లింగన్న,అల్లా బకాష్ ఆంజనేయులు,గొల్ల.రామక ృష?,గోవర్ధన్,బచ్చాల శేఖర్ గొల్ల పరుశురాం తిమ్మగురుడు మతిన్ భాష,మస్తాన్,భాష,ప్రకాష్,చాకలిశివతదితర గ్రామప్రజలుపాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. నీలం నరేందర్.

వలిగొండ డిసెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిగులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల అంజయ్య గుండు స్వామి సంగపాక స్వామి నీలం రాములు వడ్డేబోయిన నరేష్ సంగిశెట్టి చంద్రయ్య లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.నీలం నరేందర్ బి ఆర్ ఎస్ లో చేరడానికి నాకు ఎలాంటి సంబంధం లేదని నాకు తెలియకుండానే పార్టీలో చేరారని నాకు ఎలాంటి సంబంధం లేదనినా ఆధ్వర్యంలోచేరలేదనిజిగ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం06
డిసెంబర్ 2025



## తృటిలో తప్పిన పెను ప్రమాదం

విద్యుత్ పోల్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/5 అశ్వాపురం:: మండల కేంద్రంలోని కాల్వ బజార్ లో శుక్రవారం విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్ స్తంభం పూర్తిగా విరిగి పడిపోవడం జరిగినది విద్యుత్ శాఖ అధికారులు ఘటనా స్థలానికి వచ్చి కరెంటు స్తంభానికి ట్రాక్టర్ తగిలిన కాలువ బజార్ కి వచ్చి విద్యుత్ శాఖ అధికారులు స్తంభం కింద పడ్డ స్థానికుల్ని అడిగి తెలుసుకోవడం జరిగింది స్థానికులు డాక్టరు తగలడం వల్ల స్తంభం విరిగి కింద పడినదని విద్యుత్ శాఖ అధికారులకు సంబంధిత ట్రాక్టర్ ఓనర్ తో మాట్లాడుతూ ఉన్న అధికారులు సుమారుగా స్తంభానికి యథాస్థితిలో నిలబెట్టాలి అంటే స్తంభానికి ?4,000 నుంచి 8 వేల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంది అని విద్యుత్ శాఖ అధికారులు తెలియపరిచారు డీడీ తీసి చలానా కట్టుకొని టే సరిపోతుంది అని అధికారులు తెలియజేశారు లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం విద్యుత్ శాఖ అధికారులు తెలియపరిచారుపూర్తి



## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పోమల అనంతయ్య

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా పోమల అనంతయ్య నామినేషన్ వేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు,గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోమల అనంతయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన వాడిని ఇప్పుడు కూడా నన్ను సర్పంచిగా ఆశీర్వదిస్తే గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధిలో మరియు గ్రామ ప్రజలకు అందుబాటులలో ఉండి గ్రామ సేవ చేసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామ వార్డ్ మెంబర్స్ ను కూడా భారీ మెజార్టీ తో గెలిపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా. తోటకూరి లక్ష్మణరావు :

సత్తుపల్లి డిసెంబర్ 5, ప్రజా గొంతుక ప్రజా గొంతుక న్యూస్:సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.వార్డు మెంబర్లకు నెల వారిగా జీతం కల్పిస్తా,సత్తుపల్లి మండలం. సిద్దారం గ్రామంలో, నామినేషన్ల ప్రక్రియ మూడవ,రోజు జరిగింది.సందర్భంగా, సిద్ధారం సర్పంచ్ గా, తోటకూరి లక్ష్మణరావు, నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు మట్ట చెన్నారావు గుత్తా వసంతరావు మరిడి రామారావు కొండ వినయ్ కుమార్,గొల్లమూడి మధుబాబు,మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కొరకై, యువకుడిగా మీ ముందుకు వస్తున్న, కాంగ్రెస్ పార్టీకి, సర్పంచిగా అవకాశం కల్పించాలని కోరారు. మాకు,అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి అవసరమైన తాగునీటి, వీధిలైట్లు, సి సి రోడ్ల నిర్మాణం మరియు గ్రామంలో గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు పశువులకు గొర్రెలకు సంబంధించిన వెటర్నరీ డాక్టర్ ను అందుబాటులో ఉండేలా గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేశారు. గ్రామస్తులు, లక్ష్మణరావుకు, మద్దతు తెలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష?. గోలమూడి కృష?య్య నక్క ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. నల్లంటి రాంబాబు, కిన్నెర రాంబాబు. సాదు నాగమణి, సాదు వసంతరావు. తోటకూర శివ. కిన్నెర శివ. సాదు వెంకటేశ్వర్లు. సాదు వెంకయ్య. తోటకూరి రాధా, తోటకూరి ప్రసాద్, అవధాల, వెంకటేశ్వరరావు , తోటకూరి హరిక ృష?, మట్ట సుజాత, సున్నం వెంకటేశ్వరరావు, తోటకూర పుష్ప, వార్డ్ మెంబర్లు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



## ప్రదీప్ దంపతులకు పెళ్లిరోజు ప్రత్యేక శుభాకాంక్షలు

తెలిపిన 2002 టెన్త్ బ్యాచ్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ప్రదీప్ గారికి పెళ్లిరోజు సందర్భంగా మీ టెన్త్ బ్యాచ్ 2002 మీ మిత్రులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మీ దంపతులు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఇటువంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరారు.

## భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు

### పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్



శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాగొంతుక) : భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లోని రాజరాజేశ్వర నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హెూమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హెూమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హెూమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, %ాడీ×% రిటైర్డ్ %ూ+వీ% బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హెూమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా మాదారం.

## సర్పంచ్ అభ్యర్థి కుషనపల్లి లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ సిపిఐ పార్టీలు. బలపరుస్తున్న కుశనపల్లి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి గ్రామంలో పుట్టి పెరిగిన నేను మీ అందరి సహకారంతో గత 20 సంవత్సరాలుగా వార్డు సభ్యునిగా ఆదరించిన ప్రజలకు ఇంకా ఎంతో సేవ చేయాలని ఎస్సీ జనరల్ లొ సర్పంచి అభ్యర్థిగా అవకాశం వచ్చిన నాకు మళ్లీ మీరు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించింది గెలిపించండి అని పేర్కొన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు



## మంత్రి దామోదర్ రాజా నరసింహ గారికి జన్మదిన శుభాకాంక్షలు

– జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యు. గోపాల్తెలంగాణరాష్ట్రవైద్య,ఆరోగ్య,కుటుంబ,సంక్షేమ శాస్త్ర, మరియు సాంకేతిక,శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఇటువంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా కోరారు.

## గోపినగర్,నెహ్రూనగర్ లో సమస్యలపై కార్పొరేటర్ రాగం పాదయాత్ర





శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపినగర్, నెహ్రూనగర్ ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్, విద్యుత్, స్ట్రీట్ లైట్స్, అర్బన్ ఫారెస్ట్, జలమండలి తదితర విభాగాల అధికారులతో కలిసి విస్తృత పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు కోరినట్టు నూతన సివరేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను నిర్మూలించేందుకు జలమండలి అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సీసీ రోడ్ల పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లను త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పారిశుద్ధ్యంపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి క్లోరినేషన్, దోమల నియంత్రణ చర్యలు కూడా నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నూతన స్ట్రీట్ లైట్స్ మరియు ఐమాస్ట్ లైట్స్‌ను దశల వారీగా ఏర్పాటు చేయాలంటూ సంబంధిత విభాగానికి సూచనలు ఇచ్చారు. నెహ్రూనగర్ కబురుస్తాన్‌లో పెరిగిన చెట్లను, కొమ్మలను తొలగించాలని యబీడీ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం రేషన్ షాపులో స్థానికులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ. శ్రీకాంత్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ. శిరీష, డిఈ. ఆనంద్, ఏఈ.భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, స్ట్రీట్ లైట్స్ ఏఈ. లిఖిత, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు రమేష్, ముంతాజ్ బేగం, మహేందర్ సింగ్, నరసింహ రెడ్డి, యాదగిరి, దస్తగిరి, అలీం, ఖాదర్ ఖాన్, గౌతమ్, నరేందర్, మహేష్, నాందేవ్, షైబాజ్, వినయ్, విజయ్, అలాగే విద్యుత్, యూబీడి, శానిటేషన్ సిబ్బంది, స్థానిక వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ను జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన కార్పొరేటర్. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి చేయూతనిస్తూ.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చేవారి సౌకర్యార్థం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బయట హోటల్ లలో 5 రూపాయలకు టీ కూడా రాదని, అలాంటిది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం జరుగుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ కవిత, గోపికృష్ణ, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆంజనేయులు, కృష్ణ యాదవ్, అజీమ్, మొయిస్, దాదు, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వినయ్ జిహెచ్ఎంసీ సంభందిత సిబ్బంది, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో నామినేషన్ దాఖలు చేసిన గొడ్ల బాబురావు..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 8వ వార్డుకు జర్నలిస్టు గొడ్ల బాబురావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఐ. వెంకటేశ్వర్లు కు అందించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, బీఆర్ఎస్, సిపిఎం బలపరిచిన అభ్యర్థిగా ఆయన బరిలో ఉన్నారు. అన్నారుగూడెం పంచాయతీ జనరల్ కు కేటాయించారు. అందులో భాగంగా వార్డుకు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కెవి), దొడ్డా శ్రీనివాసరావు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



## తల్లాడ మేజర్ పంచాయతీ ప్రజలతో కలిసి నామినేషన్ వేసిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు .

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు 5.12.25 శుక్రవారం నాడు నారాయణపురం గ్రామం నుంచి భారీ జనసంద్రహంతో భారీ ర్యాలీ నిర్వహించినారు. అనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గారు మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా తల్లాడ మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి గారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన మేరకు ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో తల్లాడ మేజర్ పంచాయతీ అభ్యర్థిగా నిలబడటం జరిగిందని తల్లాడ నారాయణపురం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా చాలామంది లబ్ధి పొందారని ఇంకా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకున్నట్లయితే తమ గ్రామ పంచాయతీలకు మంచి మేలు జరుగుతుందని మీరందరూ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరికీ దగ్గుల రఘుపతి రెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. బిలి



## మన గ్రామం అభివృద్ధి జరగాలిఅంటే ఒక మంచి నాయకున్ని ఎన్నుకోండి

అప్పుడే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది. బ్రతకడానికి రాజకీయాల్లోకి రావద్దు బ్రతుకులు మార్చడానికి రాజకీయాల్లోకి రండి ఎందుకంటే రాజకీయం ఉద్యోగం కాదు ఒక సామాజిక బాధ్యతఅని భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్ అన్నారు.

## ఆశీర్వాదంచి గెలిపించండి అభివృద్ధి చేస్తా



ప్రజా గొంతుక న్యూస్బీ:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను ఎన్నిక చేసి నామినేషన్ వేయడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా గౌరీ శ్రీనివాస్ !వ వార్డు అభ్యర్థి సురుకంటి పద్మారెడ్డి,2వ వార్డ్ బొమ్మ మల్లేష్ 3వ వార్డ్ రావుల శ్రీశైలం 4 వవార్డ్ బడుగు లక్ష్మీ ప్రజాపతి 5వవార్డ్ గట్టు ప్రశాంత్ 6వవార్డ్ సిలివేరు లింగస్వామి ,7వ వార్డు బొమ్మ శ్వేత కిశోర్ 8వ వార్డు ఊదర రమేష్ 9వ వార్డు బొమ్మ అమరావతి లింగస్వామీ 10వవార్డు మెంబర్ షేక్ ఫాతిమాభి మొదలగువారు నామినేషన్ వేయడం జరిగినది సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో నామినేషన్ వేయడం జరిగినది అదేవిధంగా వార్డ్ మెంబర్లు కూడా ఘనంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని నీ సహకారంతో సర్పంచిగా గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరారు గత కొన్ని సంవత్సరాలుగా మా కుటుంబం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం నాకు కలిగిందని గౌరీ శ్రీనివాస్ తెలియజేశారు ఈ యొక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరు కూడా నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించగలరని మనవి చేశారు. గ్రామ ప్రజలకు నేను ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తప్పకుండా నన్ను గెలిపిస్తారని ఆశిస్తూ ఆశీర్వదిస్తారని కోరుతున్నానని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి కాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి బొమ్మ సాలయ్య ఫకీర్ మహమ్మద్ బాబర్ మనోహర్ గుప్తా సర్దార్ అత్తాపురం వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ముప్వా భద్రమ్మ



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ముప్వా భద్రమ్మ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముప్వా భద్రమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని మిట్టపల్లి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల వల్ల చాలామంది లబ్ధి పొందారు అని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మిట్టపల్లి గ్రామపంచాయతీకి మరెన్నో సేవలు చేసే అవకాశం కల్పించాలని ముప్వ భద్రమ్మ మిట్టపల్లి గ్రామ ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్వా రోశయ్య , చిత్తలూరు రమేష్ ముప్వా కృష్ణార్జున్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బిలి



## సర్పంచ్ నామినేషన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చివరి రోజు నామినేషన్ ప్రక్రియ ఊపందుకోవడం జరిగింది. ఈ నామినేషన్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జోగు వెంకటయ్య గౌడ్ అదేవిధంగా వార్డు సభ్యులు నామినేషన్ లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి నోచుకోవాలని అన్నారు. వెంకటయ్య గౌడ్ వ్యక్తి,మంచి వ్యక్తిత్వం కలిగిన మనిషి కావున గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,మార్కెట్ చేర్మెన్ బిఎస్. ఆంజనేయులు,బొలసాని శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఆనందం, కడుమూరి రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి గోపాల్, పార్టీ ముఖ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన ఆరెగూడెం బీజేపీ సర్పంచ్ అభ్యర్థి మునుగాల స్వప్న మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థి మునగాల స్వప్న మహిపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ,గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మునుగాల స్వప్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని , ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. అనేక రకాల సమస్యలను పరిష్కరించే దిశగా పరిపాలన సాగిస్తూ అన్ని వర్గాల కోసం పని చేస్తానని తెలిపారు. యువత, మహిళలు,వృద్ధుల కోసం ప్రణాళిక ప్రకారం పని చేస్తానని తెలిపారు.



## తిరుపతి అన్నదాన సత్రం కోశాధికారి ఏకగ్రీవంగా నియామక

ప్రజా గొంతుక డిసెంబరు 5 డివిజన్ ప్రతినిధి శిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ పద్మశాలి నిత్య అన్నదాన సత్రం తిరుపతి కోశాధికారిగా గౌరవనీయులు పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు సిరాందాస్ కృష్ణయ్య ని నియమించినారు వారికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ సోదరుడు సిరం దాసు వెంకటేశ్వర్లు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం అధ్యక్షులు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం06
డిసెంబర్ 2025

# అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి



– ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీబ్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీఅన్నారు. శుక్రవారం స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భీమిడి ప్రదీప్ జీ నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరిట గ్రామ పంచాయతీలను అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిందని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధి కి ఎస్ లింగోటం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నానని, పేద ప్రజల పిల్లల విద్యకు తన సొంత ఖర్చులతో సహకరించానని తెలిపారు. ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్ధ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్ధమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి



డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 5 /కొత్తగూడెం: పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ స్పష్టం చేశారు.శుక్రవారం, చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంత గ్రౌండ్‌లో పల్లి టూ టౌన్ ఎస్.హెచ్.ఓ. డి. ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్య అతిథిగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హాజరై ప్రసంగించారు. ప్రచారం, సభలు, రోడ్‌షోలు నిర్వహించడానికి ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా ప్రచారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా అభ్యర్థులు, నాయకులు శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా రెచ్చగొట్టేలా మాట్లాడటం, ప్రచారం చేయడం చేయకూడదని తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన నియమాలను ప్రతి అభ్యర్థి పాటించాలని, నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయకూడదని గుర్తు చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నిర్భయంగా మరియు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అప్పీల్ చేశారు. ఎవరైనా డబ్బు, మద్యం లేదా ఇతర వస్తువులతో ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు లేదా ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ. డి. ప్రతాప్ మాట్లాడుతూ, పోలింగ్ రోజున సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరిస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా ఉంటుందని వివరించారు.,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలకు ఎన్నికల నియమావళిని గురించి పూర్తిగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రెహమాన్, సిఐ డి ప్రతాప్, ఎస్సై మనిషా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ లో కమ్యూనిటీ హాల్, సీసీ కెమెరాలకు పది లక్షల రూపాయల మంజూరు



శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 05 (ప్రజాగొంతుక) : ఆదర్శ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.10,00,000/- పది లక్షలు అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పనులకు ఎస్డిఎఫ్ నిధుల ద్వారా కేటాయించిన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కాలనీలో చిన్న చిన్న సమావేశాలు, ఫంక్షన్స్ నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా కాలనీ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని, ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. శేరిలింగంపల్లి డివిజన్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ ల్లో నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు."ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. నేర శోధన, నేర నివారణలో ఇవి ఎంతో ఉపయోగపడతాయి," అని పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా అదనంగా రూ.1 కోటి కేటాయించడంతో పాటు, ప్రతి కాలనీ%-%బస్తీలో ఈ నిఘా వ్యవస్థ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు వారికి మరింత మద్దతు ఇస్తాయని చెప్పారు. అనంతరం ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు, కమ్యూనిటీ హాల్ సీసీ కెమెరాల ఏర్పాటుకు వెంటనే స్పందించి రూ.10 లక్షల నిధుల మంజూరులో సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, జి.వి.రావు, తంబీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈడుగోనిపల్లి గ్రామ పంచాయితీ ఏకగ్రీవం



-గ్రామ సర్పంచ్ గా రాణి జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం ఈ డుగోనిపల్లి గ్రామం లోనేడు గ్రామ ప్రజలు,యూత్, పెద్దల సమక్షంలో అందరి సమ్మతితో గ్రామ అభివృద్ధికై ఏకగ్రీవం గా సర్పంచ్ అభ్యర్థినిగా రాణిని ఎన్నుకోవడం జరిగింది. తదానంతరం సన్మానించి పూలమాలలతో ఘనంగా రాణి కబడ్డీ రమేష్ ను సత్కరించారు.

# ఉద్దీపకం ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధించాలి




ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని పాఠ్యాంశాలను ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మరియు బాలబాలికలకు చదువుతోపాటు వసతి సౌకర్యాలు విషయంలో సంబంధిత హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం లోని గిరిజన సంక్షేమ నారాయణరావుపేట బాలురు మరియు మంగువాయి బడువ బాలికల ఆశ్రమ పాఠశాలలు మరియు గంగారం, ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మంగువాయి బడవ, నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించి జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండేలా చేయాలని సంబంధిత ఇంజనీర్లకు ఆదేశిస్తూ, హెచ్ఎంలు దగ్గర ఉండి మీకు నచ్చిన విధంగా పనులు చేయించుకోవాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా విధులు నిర్వహిస్తూ పై అధికారుల ముందస్తు అనుమతి తీసుకోకుండా సెలవుపై వెళ్లిన నారాయణరావుపేట ఏ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు సోకాజ్ నోటీసులు జారీ చేసి హెచ్ఎం బాధ్యతల నుండి తప్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కు ఆదేశించారు. అనంతరం మంగువాయి బడవ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయానుకూలంగా మెనూ ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారము అందించాలని, వంట చేసిన తర్వాత ముందుగా హెచ్ఎం వార్డెన్ సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినీ విద్యార్థులకు వడ్డించాలని, ప్రతి నెల రెండవ శుక్రవారం నాలుగో శుక్రవారం తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్ఎం లకు సూచించారు. అనంతరం గంగారం జిపిఎస్ పాఠశాలలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలల్లో సంబంధిత టీచర్ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ తప్పనిసరిగా వచ్చేలా చూడాలని, సంబంధిత ఎస్సిఆర్పి వారానికి రెండు రోజులు ఆదర్శనగర్ పాఠశాలల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు గనుక సరిగా అర్థం చేసుకొని చెప్పలేని పక్షంలో తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ సి ఆర్ పి కి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ఇన్చార్జి హెచ్ఎం బాలాజీ, మంగువాయి బడవ హెచ్ఎం వీరమ్మ, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు లక్ష్మీ, నిర్మల మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవిత- శీర్షిక

జాతరపై –కవిత్వం జాతరలు పల్లె ప్రజలు పండగ కు ప్రతిరూపం!!

యాడాదికి ఒక దినం జాతరలు
పల్లె ప్రజలకు ఎంతో ఆనందల హరివిల్లు!!

పల్లె ప్రజలు పొద్దున పోయి పొద్దు ముకే వరకు చెమట ఒడిసి పని
చేస్తారు యడాదికోసారి జాతరలలో ఆత్మీయులతో సరదాగా
గడుపుతారు!!

కష్టోడిసి పనిచేసిన రూపాయి రూపాయి కుద పెట్టుకున్న పైసలు
ఏడాదికి ఒక దినం జాతరలో పుట్టింటిఆడపడుచుకు,ఆత్మీయులకు,
బంధుమిత్రుల కు ఆచార,
సంప్రదాయలతోగౌరవించుకుంటారు.జాతర్లు !!

ఈ అంగరంగ వైభవంగా జరిగే జాతరల,లో ఆట, పాట, వినోదంతో
కాలక్షేపం చేస్తారు!!

కవిత రచన:

బంట్రోతు రామాంజనేయులు ఎంఏ,ఎంఏ, బి.ఎడ్. సద్దలోనిపల్లి
గ్రామం,మల్దకల్ మం,జోగులాంబ గద్వాల జిల్లా–

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కుత్బుల్లాపూరా... కబ్జాలాపూర్ నియోజకవర్గమా...?



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 05 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ ను కాస్త కబ్జాలాపూర్ గా పేరు మారిస్తే బాగుటుందేమోనని ఇక్కడి కబ్జాలు చూస్తే అర్థం అవుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనం బాటలో భాగంగా శుక్రవారం జాగృతి బిసి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో శాపూర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది, రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాజులరామారంలో గల పరికి చెరువును, సూరారం లోని లింగం చెరువును పరిశీలించి చెరువు అక్రమణలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మల్లంపేటలో జాగృతి లోకి నూతనంగా చేరిన వారికి ఆమె కండువా కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. చర్చి గాగిల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జాగృతి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన పరికి చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందని చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని తెలిసిందని అగ్రహం వ్యక్తం చేసారు. పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారని ఈ కబ్జా ల తతంగం లో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారన్నారు.ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని, ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారని ఇది గతపాలకుల, అధికారుల అలసత్వం అని ఏద్దేవా చేసింది.? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసిందని,హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదన్నారు. ఆయన అండదండలతోనే చెరువుల కబ్జాలు జరిగయన్నారు. పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో జగద్గిరిగుట్ట బస్సు డిపో ను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిన ప్రజాప్రతినిధులకు ఇప్పటి వరకు ఏర్పాటు చేసే సోయిలేదా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీ మంజూరైన దానిని ఏర్పాటు చేసే దమ్ము కూడా ఇక్కడి నాయకులకు లేదా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని డిమాండ్ చేసింది. ప్రజల పక్షానే జాగృతి పోరాటం చేస్తుందని... పేదలకు న్యాయం చేయకుండా మోసం చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాగిడి వెంకటరామిరెడ్డి, అధికార ప్రతినిధి పడాల మనోజ్, శీలం వీరేందర్, సీతారాం, సంధ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచి,వార్డు సభ్యులను మెజార్టీతో గెలిపిస్తాం

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి దేశ్ముఖ చంద్ర భూపాల్ రావు అదేవిధంగా వార్డు సభ్యులను ఈ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని జిల్లా యువ నాయకులు ఆర్. వెంకట్,యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం,మాజీ వార్డ్ మెంబర్ గుండ బాలకృష్ణ,గ్రామ అధ్యక్షులు షార్పొద్దీన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వేముల రాములు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికుల పనిచేసి అధికార పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.మన గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో,అనేక సంక్షేమ పథకాలతో గ్రామము ముందడుగు వేస్తుందని తెలిపారు.శుక్రవారం నామినేషన్ చివరి ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ ప్రక్రియను ముగించారు.



# దేవరకొండలో ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత....

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:05సీఎం పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ %-% సభ ప్రాంగణం %-% పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పి...ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు చేపట్టకుండా 1250 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు..1 ఎస్పీ, 2 అడిషనల్ ఎస్పీలు, 10 డీఎస్పీలు, 36 సీఐలు, 115 ఎస్ఐలుతో భారీ పోలీస్ దళం మోహరింపు...హెలిప్యాడ్ నుండి కాన్వాయ్ %-% పబ్లిక్ మీటింగ్ వరకు రోడ్ ఓపెనింగ్, రూఫ్ టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీమ్‌లు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్యూ.ఆర్.టి లను రంగంలోకి దించడంతో అప్రమత్త భద్రత...ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ %-% మొత్తం 7 ప్రత్యేక స్థలాల ఏర్పాటు...ప్రజలు %-% వీఐపీల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, సెక్టార్ ఆధారిత బందోబస్తుకు డీఎస్పీలు ఇన్‌చార్జీలు...సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ ప్రత్యేక ఆదేశాలు...సభ పూర్తయ్యే వరకు పటిష్ట భద్రత కొనసాగింపు...



# సూర్యాపేట ప్రైవేటు పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 05)సూర్యాపేట: పట్టణ ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ కమిటీ సమావేశం గురువారం రాత్రి త్రివేణి హైస్కూల్ లో జరిగింది. ఈ సమావేశంలో ఇరు సంఘాల మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు సంఘటితమై అసోసియేషన్ గా ఏర్పడి నూతన కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. కొత్తగా ఏర్పడిన 5 మెన్ కమిటీ సభ్యులుగా పి.హరి(త్రివేణి), ప్రకాష్ రెడ్డి (సిటీ), శ్రీనివాస్ నాయుడు (సిటీ సెంట్రల్), ఉపేందర్ రెడ్డి (ఎస్ఎంటి),ఖమ్మం పాటి భిక్షపతి గౌడ్ (ఆల్ఫా బెట్స్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో అసోసియేషనకు చెందిన 52 మంది సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన 5 మెన్ కమిటీ సూర్యాపేట పట్టణ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, సంఘ పటిష్టతకు దిశా నిర్దేశం చేస్తుందని పలువురు వ్యవహర్తలు అభిప్రాయపడ్డారు.



# దామోదర్ రాజ నరసింహ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ..తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికి హృదయపూర్వక జన్మదిన సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువుగట్టు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అభివృద్ధికై ప్రచారంలో పాల్గొన్న వార్డు మెంబర్లు....





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్: 05నల్గొండ జిల్లా చెరువుగట్టు బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నడింపల్లి శ్రీనివాస్ (శీను స్వామి) నడింపల్లి మంజుల ప్రచారంలో భాగంగా చెరువుగట్టు గ్రామంలో మహిళలు యువకులు పార్టీ నాయకులు పార్టీ పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది గ్రామ ప్రజలు వారి గెలుపుని ఆకాంక్షిస్తూ ఉన్నారని పార్టీ పెద్దలు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాజీ సర్పంచ్ మల్లీ రమణ బాలకృష్ణ పార్టీ నాయకులు అన్నారు గ్రామాభివృద్ధికి తోడ్పడతానని దినదినం అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది ఈ రోజు ప్రచారం లో పాల్గొన్నవారు ఒకటో వార్డు దెందే లింగమ్మ , రెండో వార్డు చీర సత్తమ్మ, మూడో వార్డు కట్ట రామకృష్ణ, నాలుగో వార్డు దాసోజు బిందు, ఐదో వార్డు మిరియాల రాజేష్, ఆరో వార్డు, ఏడవ వార్డు కడగంటి మంజుల, ఎనిమిదవ వార్డు కొమ్ము లలిత, తొమ్మిదవ వ వార్డు విష్ణువర్ధన్ రెడ్డి, పదో వార్డు వనం శంకర్ ప్రచార కార్యక్రమంలో మరియు మర్రి నరసింహ,మద్దెల రమేష్ పాల్గొన్నారు



# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

మార్తినేని పాపారావు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రజాగొంతుక /కేసముద్రం డిసెంబర్ /5 కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం తాడబోయిన శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం ,ఇనుగుర్తి మండలాల్లోని సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న సభ్యులను గెలిపించుకోవాలన్నారు. ఎందుకంటే గ్రామ అభివృద్ధిలో ప్రశ్నించే తత్వం ఉన్న కమ్యూనిస్టు నాయకులు ఉండాలన్నారు. కాబట్టి కార్మికులు, ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, పార్టీ నాయకులు రాబోయే రోజులలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడే ఎర్రజెండా సిపిఎం పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మండల కమిటీ సభ్యులు మొడెం వెంకటేశ్వర్లు జల్లే జయరాజు కావటి నరసయ్య అల్పుగొండ సావిత్ర జాటోత్ వెంకన్న సోమవారపు ఎల్లయ్య గ్రామ శాఖ కార్యదర్శులు ముద్రకోల శ్రీను ఎస్కే అమీర్ మరియు శెట్టే బోయిన యాకయ్య తులసి మొగ్గ శేఖర్ తోట యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నిక నేపథ్యంలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సర్పంచ్ గా తనకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలని కోరారు.తాను సర్పంచ్ గా గెలిస్తే ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని , గ్రామంలో సమస్యలు త్రాగునీరు,రోడ్లు మరియు మురికి కాలువలు మరియు గొల్లపల్లి కీ వైకుంఠ ధామం పరిష్కారం ఏర్పాటు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని నిత్యం ప్రజలంద్యలో ఉంటూ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తూ గ్రామ ప్రజలకి సంక్షేమ పథకాలు అందేలా చేస్తూ గ్రామంలోని సమస్యలని పరిష్కారం చేస్తూ మన గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దుతాను అని అన్నారు.గ్రామంలోని ప్రజలు మరియు యువత నాకు మద్దతుగా నిలిచి ఈ ఎన్నికలో తనకి ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకోవాలని కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ ప్రజలందరిని కోరడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గ్రామ అభివృద్ధికై సర్పంచ్ గా పోటీ చేస్తున్నా



బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓరుగంటి శిరీష ధనరాజ్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓరుగంటి శిరీష ధనరాజ్ అన్నారు.శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా ఓటుగంటి శిరీష ధనరాజ్ నామినేషన్ వేయడం జరిగింది.వారితో పాటు మిత్రపక్షాలకు సంబందించిన అభ్యర్థులు 10వార్డులకు నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా శిరీష ధనరాజ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి డి నాగవరం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చనని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బూడిద దేవేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,దోనూరి జంగారెడ్డి తొరుపునూరి బాల్ రాజ్ గౌడ్ రెవెల్లి సత్యనారాయణ పులిగిల్ల శ్రీనివాస చారి సిలివేరు రమేష్ బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి

## ...మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:05 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదలకు నిజమైన సంక్షేమం ప్రారంభమయ్యింది...బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో పేదలకు చేసింది ఏమీ లేదు...తిప్పర్తి %డ% జొన్నలగడ్డ గూడెంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు మంత్రి ప్రచారం..మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు%–%రేషన్‌కార్డులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...నాసిరకం బతుకమ్మ చీరలతో మహిళలను అవమానించింది బీఆర్ఎస్..సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి పిలుపు...ఎన్నికలు ముగిసిన వెంటనే అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయింపు చేస్తామని హామీ...గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ చేతుల్లోనే సాధ్యం అవుతుంది...



## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు

### ఆకర్షితులై పలు కుటుంబాలు చేరికలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మరల మడుగు ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్/5అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాలకు మన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. చేపట్టే అభివృద్ధి ఆకర్షితులై మల్లెల మడుగు లో కాంగ్రెస్ పార్టీలో 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరిగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి. ఓరుగంటి రమేష్ బాబు. కండోలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగినది . పెద్ద పొంగు సురేష్ వడ్లకొండ ఉపేందర్. వేముల వెంకటేష్. వడ్లకొండ దుర్గారావు. బొడ్డు శ్రీను.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ తూము పెద్ద రాఘవులు బచ్చు వెంకటరమణ ఆవుల రవి.. రాగం మల్లయ్య. మచ్చ నరసింహారావుశ్యామకూరి వెంకన్న మాన ది సైదులు . బేతం బాబు బారాస్ సంపత్ బేతం బాబుబ్రహ్మనాయుడు గొడ్డ నాగేష్ కోలా శశికాంత్తదితరులు పాల్గొన్నారు



## హాలియాలో మర్కస్ మస్జిద్ మస్జిదే మునవ్వర మస్జీద్ పుణ:నిర్మాణం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:05 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలెమాయే హింద్ అధ్యక్షులు, నాజీమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ,జనాబ్ హజరత్ మౌలానా సయ్యద్ ఏసానుద్దీన్ ఖాస్మి నల్గొండ మిర్యాలగూడ దేవరకొండ మత పెద్దలు హాజరయ్యారు.జనాబ్ మౌలానా ఏసానుద్దీన్ ఖాస్మి తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలేమాయే హింద్ అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారిగా మన హాలియా కు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జానారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్..

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:05ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ ను ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు.గట్టుపల్ మండలం, తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది.బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో అధికారులు పట్టుకున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...

# అశ్వాపురంలో బీఆర్ఎస్ ప్రచారం వేగం అభ్యర్థులకు ప్రజల మద్దతు వెల్లువ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/5 ఇంటింటి పర్యటనలతో ప్రచార వేగం పెంచుతున్న పార్టీ నాయకులు చవిటిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారంఅశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న యువకుడు, విద్యావేత్త భూక్య చందులాల్ మద్దతు క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయం చవిటిగూడెం లో బీఆర్ఎస్ మండల నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారంనిర్వహించారు.గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు చందులాల్‌ను సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రజలను ఆశీర్వాదం కోరారు. సర్పంచ్ అభ్యర్థి భూక్య చందులాల్ 'కత్తెర' గుర్తుకు, 4వ వార్డ్ అభ్యర్థి భూక్య నరసింహ నాయక్ 'గ్యాస్ పొయ్యి' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని పార్టీ నాయకులు గ్రామస్థులను విజ్ఞప్తి చేశారు. తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందులాల్ మాట్లాడుతూ, అశ్వాపురం సమగ్రాభివృద్ధే నా లక్ష్యం. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు ప్రయోజనకరంగా నిలుస్తాయి. గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు కందుల కృష్ణ, అర్జునరావు, యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు భాగవత సతీష్, కూరపాటి చలపతిరావు, చిలకా వెంకటరామయ్య, వార్డ్ సభ్య అభ్యర్థులు నక్కనపోయిన పాపారావు, భూక్య నరసింహారావు, చెట్టుపల్లి శేఖర్, మురికిపూడి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రచారాన్ని విజయవంతం చేశారు



## ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మంత్రి......

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:05డిసెంబర్ 8%–%9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%–%2025 కు రావాలని అధికారిక ఆహ్వానం అందజేత...దావోస్ ఆర్థిక ఫోరం తరహాలో సమ్మిట్ నిర్వహణ...ప్రపంచ, జాతీయ స్థాయి పరిశ్రమల పెద్దలు, వ్యాపార సంస్థలు, ఆర్థిక నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొనున్నట్లు ఏపీ సీఎం కు తెలిపిన మంత్రి...తెలంగాణను %వి%3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగమైన సదస్సు...దేశ ఆర్థికాభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలక సమ్మిట్ గా పేర్కొన్నారు..రోడ్లు భావనాల శాఖ సినిమాటోగ్రఫీ – మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తాజా పరిణామాల నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కూడా కోమటిరెడ్డి కలుస్తారని ఊహాగానాలు వినిపించాయి...అయితే ఆయన సీఎం చంద్రబాబును మాత్రం కలిసి హైదరాబాద్ వెళ్ళిపోయారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రతి ఆడపిల్లలు చదువును ఆయుధంలా మలచుకోవాలి



ఎస్.ఓ. డి నారాయణమ్మప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ప్రతి ఆడపిల్లలు చదువును ఆయుధంలా మలచుకోని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్.ఓ. డి నారాయణమ్మ అన్నారు. కస్తూరిభ గాంధీ పాఠశాల కళాశాల నందు బాల రక్ష భవన్ నుంచి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కళాశాల బాలికలకు పాఠశాల ,ఇంటర్ విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగ నుండి ప్రొటక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ ఈరోజు సమాజంలో ప్రతి ఒక్కరి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని ప్రతిఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యచరణ చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల మన మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా ఉండాలి. తల్లిదండ్రులకు పిల్లలు చదువుతూ మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు పై మీ బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుందని తెలిపారు . పాఠశాల, ఇంటర్మీడియట్ దశలో విద్యార్థి పూర్తిస్థాయి అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలని భవిష్యత్తు , తల్లిదండ్రుల , సమాజం ప్రస్తుతం ఉన్న పరిస్థితులు గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. బాల రక్షబంధ సిబ్బంది శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ పాఠశాల ఇంటర్మీడియట్ దశలో పిల్లలు తీసుకుని నిర్ణయాలు మీ జీవితంలో పునాదుల్లా ఉంటాయని తెలిపినారు . మంచి స్నేహాలు మాత్రమే చేయాలని చేడు స్నేహాలు దూరంగా ఉండాలని మరియు ఉపాధ్యాయుల మీద గౌరవం ఉండాలని ప్రతి ఒక్కరికి విధేయులుగా ఉండాలని చెప్పినారు. పాఠశాల %ఒ% కళాశాల ప్రధానోపాధ్యాయులు డి నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా గ్రామస్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారిని ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల ప్రేమించారని తల్లిదండ్రులు గౌరవించాలని ఇంటర్మీడియట్ దశలో అన్ని విషయాలలో పూర్తిస్థాయి పరిజ్ఞానం సాధించాలని కళాశాత మంచి పేరు తీసుకురావాలని అందరి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపల్, డి నారాయణమ్మ గారు అధ్యాపక బృందం మరియు బాల రక్ష భవన్ సిబ్బంది మీరా, శ్రీలక్ష్మి ఎయిడ్ స్వచ్ఛత సంస్థ సుజాత తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపురం మండలంలో నామినేషన్ ల కోలాహలం







వెంకటాపురం డిసెంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, నామినేషన్ లు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి తాటి సరస్వతి వెంకటాపురంలో మండల లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ చిడెం శివ గారి ఇంటి దగ్గర నుండి ఊరేగింపుతో సర్పంచ్ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మరియు పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రావు మరియు సునీల్ బాలసాని వేణు చిడెం సాయి ప్రకాష్ రవి బాలసాని మధు గాంజర్ల నాగేశ్వరరావు రమేష్ మల్లన్న నాగేశ్వరావు ముఖ్య కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున వచ్చి సంబంధిత కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాన్ని అధికారులకు సమర్పించారు. తదుపరి ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పరచుకొని గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తుచేయాలని ఇందులో భాగంగా ప్రతి మహిళకు చీరల పంపిణీ,మరియు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం%-శీ%, మరియు పేదలకు సన్న బియ్యం, రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ, రైతులకు వడ్ల మీద మార్కెట్ యార్డ్ నందు కింటాకు 500 బోనస్, మహిళలకు డ్వాక్రా తరఫున వడ్డీ లేని రుణాలు రెండు లక్షల వరకు, ఇలాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పథకాలను చూసి ప్రజలు గ్రామ సర్పంచ్ అభ్యర్థులను వార్డు నెంబర్లను గెలిపించుకుంటారు. అని పార్టీ పెద్దలు కార్యకర్తలకు గెలుపు మాదే అని ప్రజలు మా పక్షానే ఉన్నారు. అని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, చెప్పున్నారు. అయినా మన వంతు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామాన నా అభ్యర్థి తరఫున అందరూ కార్యకర్తలు మనం చేసిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ తెలియజేయాలని కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అభ్యర్థులను ఆఖండ విజయంతో గెలిపించుకోవాలని పార్టీ దిశా నిర్దేశం చేసింది.



# పసిడి ధరల్లో తగ్గుదల.. స్థిరంగా వెండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత్‌లో గోల్డ్ రేట్స్ స్వల్పంగా తగ్గాయి. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం,వెండి వైపు పెట్టుబడులు మళ్లడంతో పసిడికి డిమాండ్ తగ్గింది.మరి దేశంలోని వివిధ నగరాల్లో బంగారం రేట్స్ ఎలా ఉన్నాయంటే. సామాన్యులకు రిలీఫ్‌ను ఇస్తూ బంగారం ధరలు దిగొచ్చాయి. అమెరికాలో పెరిగిన నిరుద్యోగిత ఫెడ్ రేటులో కోతపై ఆశలు పెంచినా ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడం, లాభాల స్వీకరణకు దిగడంతో అంతర్జాతీయంగా గోల్డ్ ధరలు తగ్గాయి. ఫలితంగా భారత్‌లోనూ ధరల్లో కోత నమోదైంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం (డిసెంబర్ 5) ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటి రేటుతో పోలిస్తే రూ.930 మేర తగ్గి రూ.1,29,660కు చేరింది. 22 క్యారెట్ గోల్డ్ ధరలో కూడా దాదాపు ఇదే స్థాయిలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,18,850గా ఉంది. వెండి ధరలు మాత్రం యథాతథంగా గరిష్ఠ స్థాయిలోనే కొనసాగుతున్నాయి. కిలో వెండి ధర రూ.1,90,900గా ఉంది గోల్డ్ సిల్వర్ అమెరికాలో నిరుద్యోగిత పెరిగినట్టు తాజా ప్రభుత్వ గణాంకాల్లో స్పష్టమైంది. దీంతో, ఇంట్రాడే ట్రేడింగ్‌లో గోల్డ్ ధరలు దూసుకెళ్లినా ఇన్వెస్టర్లు మాత్రం అప్రమత్తంగా వ్యవహరిస్తూ లాభాల స్వీకరణకు దిగడంతో బంగారం ధరలపై ప్రతికూల ప్రభావం పడింది. ఇక యూఎస్ ద్రవ్యోల్బణానికి సంబంధించిన డేటా కూడా విడుదల కావాల్సి ఉండటంతో గోల్డ్‌కు ఆశించిన మేర డిమాండ్ పెరగలేదు. మరోవైపు, పారిశ్రామికంగా అధిక డిమాండ్ ఉన్న వెండి వైపు స్పెక్యులేటివ్ పెట్టుబడులు మళ్లాయి. దీంతో, బంగారం ధరలు దిగొచ్చాయి. అయితే, అమెరికా ఆర్థికంగా బలహీనపడటంతో ఫెడ్ రేటు కోత తప్పదన్న అంచనాలు బలపడ్డాయి. దీంతో, గోల్డ్ రేట్స్ మళ్లీ పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.



# బీసీ రిజర్వేషన్లపై ఆత్మహత్య చేసుకున్న “సాయి ఈశ్వర్” కు నివాళులర్పించిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 05 ( ప్రజా గొంతుక )బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆడుతున్న నాటకాలకు విసుకు చెందిన జగద్గిరిగుట్ట బీరప్ప నగర్ నివాసి సాయి ఈశ్వర్ గురువారం రాత్రి బోడుప్పల్ లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా రాత్రి నుంచి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందగా శుక్రవారం సాయంత్రం సాయి ఈశ్వర్ మృతదేహానికి జగద్గిరిగుట్టలోని వారి నివాసంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా శాసనమండలి చైర్మన్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ తో పాటుగా స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# మీ ఇంటి బిడ్డగా దీవించండి ఆశీర్వాదించి గెలిపించండి



సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను ఎంపికచేసి నామినేషన్ వేయడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య తెలిపారు సర్పంచ్ అభ్యర్థిగా గౌరీ శ్రీనివాస్ ఒకటవ వార్డు అభ్యర్థి సురుకంటి పద్మా రెడ్డి రెండవ వార్డ్ బొమ్మ మల్లేష్ మూడవ వార్డు రావుల శ్రీశైలం నాలుగో వార్డ్ ఐదుగు లక్ష్మీ ప్రజాపతి ఐదవ వార్డ్ గట్టు ప్రశాంత్ ఆరో అవార్డు సిలివేరు లింగస్వామి ఏడవ వార్డు బొమ్మ శ్వేతా కిషోర్ 8వ వార్డు ఊదరి రమేష్ 9వ వార్డు బొమ్మ అమరావతి లింగస్వామి పదవ వార్డ్ మెంబర్ షేక్ ఫాతిమా బీ మొదలగు వారు నామినేషన్ వేయడం జరిగింది సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో నామినేషన్ వేయడం జరిగింది అదేవిధంగా వార్డు మెంబర్లు కూడా ఘనంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని మీ సహకారంతో ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు గత కొన్ని సంవత్సరాలుగా మా కుటుంబం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ పరంగా అనేక సేవలు అందించామని దానిలో భాగంగా నాకు సర్పంచిగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఈ యొక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి పారదర్శకమైన నిజాయితీతో కూడిన పాలనా అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నానని ప్రధాన ఐదు హామీలు శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన పల్లె ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దోమలు ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణం నిర్మించడం ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చెయ్యడం వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం పక్క రోడ్లు రవాణా గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత మట్టి రోడ్లను కూడా సీమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చెయ్యడం రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టడం విద్య మరియు యువత సాధికారత ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు డిజిటల్ తరగతి గదులుఏర్పాటు చేయించి నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం యువత కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలనుఏర్పాటు చేసి ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం పారదర్శక పాలన డబ్బు దుర్వినియోగం ఉండదు ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడడం గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం నన్ను గెలిపిస్తే కేవలం పాలకుడిగా కాకుండా మీ సేవకుడిగా ఉంటానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను మీ ఆశీస్సులు ఒక్కసారి నాపై నమ్మకం పెట్టి రాబోతున్న ఎలక్షన్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి బొమ్మ సాలయ్య ఫకీర్ మహమ్మద్ బాబర్ మనోహర్ గుప్త సర్దార్ అత్తాపురం వెంకటరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

లద్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి రాగుల స్వరూప%-%సారయ్యప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: గ్రామాభివృద్ధి నా ప్రథమ కర్తవ్యం అని జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం లద్నూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రాగుల స్వరూప%-%సారయ్య అన్నారు. శుక్రవారం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో ఊరేగింపుగా లద్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కోలాటాలు బాణసంచా కాల్చి పండగ వాతావరణంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లద్నూర్ గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలిపించగలరని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం,యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ఆశీర్వదించండి అందరికి అందుబాటులో ఉంటా



పేదల తరుపున పోరాడుతా అభివృద్ధి ని పరిగెత్తిస్తా అందరు నా కుటుంబ సభ్యులే ఒక్కసారి అవకాశం ఇవ్వండి బుట్టాయిగూడెం రెబల్ సర్పంచ్ అభ్యర్థి సురేందర్ సునారికాని కన్నాయిగూడెం // ప్రజాగొంతుక //గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం పంచాయతీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి సునారికాని సురేందర్ అన్నారు.గురువారం సర్పంచ్ అభ్యర్థిగా సురేందర్ నామినేషన్ వేయడం జరిగింది.వారితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సునారికాని సురేందర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి బుట్టాయిగూడెం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తాననీ,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చానని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం06
డిసెంబర్ 2025

## పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 05 డిసెంబర్ 2025.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిసెంబర్ , 5 , 2025 రోజున నర్సంపేటలో పర్యటించారు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం లో భాగంగా దాదాపు 532. 24 కోట్ల పనుల అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. రూపాయలు 200 కోట్లతో సమీకృత పాఠశాల, రూపాయలు 130 కోట్ల తో ప్రభుత్వ కళాశాల హాస్టల్ భవనాలు, రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఉచిత విద్యుత్తు ద్వారా రైతులను బాగు చేశామని, 24 గంటలు రైతులకు కరెంటు అందుబాటులో ఉండేలా చేశామని 12,000 ప్రతి రైతుకు అందించామని, 9 వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, రైతులు పండించిన సన్న వడ్లు ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని , వరి పంట పండించడంలో తెలంగాణ మూడో స్థానంలో ఉందని, కోటి పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు అందజేశామని, మూడు కోట్ల 10 లక్షల మంది కుటుంబాలకు సన్న బియ్యం ఇచ్చామని, పేదల కోసం ఇంద్రమైండ్ల ప్రతిపాదన చేశామని, గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే, ప్రజలను ఆదుకోలేదని, ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజల పట్ల సేవ చేసే దృక్పథాన్ని కలిగి ఉంటుందని, నర్సంపేటకు మరొక 3000 ఇందిరమ్మ ఇండ్లు , వచ్చే ఆర్థిక సంవత్సరానికి మంజూరు చేస్తామని, తెలంగాణ ప్రజలు కమ్యూనికేషన్ ఎడ్యుకేషన్ ఇరిగేషన్ వంటి రంగాలలో ఇంకా అభివృద్ధి సాధించాలని , గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఇంకా అభివృద్ధిలోకి ప్రయాణించాలని, హైదరాబాద్ మాదిరిగా వరంగల్ ని కూడా అంది రంగాల్లో అభివృద్ధి చేస్తామని, దీనికి మంత్రుల సహకారం మీకు ఉంటుందని, వరంగల్ లో కూడా అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ మాదిరిగా వరంగల్ ను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభని విజయవంతం చేశారు.

## వంద రూపాయలు ఇవ్వను వంద సంవత్సరాలు గుర్తుండేపనులుచేస్తా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని ఇర్ప సంధ్యారాణి ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రచారంలో ఓటర్లతో మీకు ఎన్నిడబ్బులు ఇచ్చిన ఒక్కరోజులో ఖర్చు అవుతాయి నేను వంద రూపాయలు ఇవ్వను మీకు వంద సంవత్సరాలు గుర్తుండే విధంగా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. మన పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయి.నేటి వరకు త్రాగునీటి కోసం అవస్థలుపడుతున్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీలు లేవు. అంగన్వాడీ భవనాలు, టీచర్లు లేరు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మన గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వధించాలని, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని మీ ప్రతీ సమస్యకు ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ దుబ్బ రాజు, దుబ్బ సమ్మయ్య, ఇర్ప రామకృష్ణ, ఇర్ప రవి, సప్కా అశోక్, ఇర్ప హరి బాబు, ఇర్ప శివ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** గ్రామాలలో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి జరిగినపుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అని గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే పరమావధి గా పనిచేస్తున్నది అని తెలియజేశారు. ప్రజలు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే పేద ప్రజలు ఆనందంగా జీవిస్తారని, ఆర్థికంగా ప్రజలు ఎదుగుతారని అన్నారు. గ్రామంలో మార్పు రావాలి అంటే అధికార పార్టీ బలపరిచిన మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. జనరల్ స్థానంలో వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఆశీర్వదించండి అందరికి అందుబాటులో ఉంటా



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మీ తమ్ముని నేను గ్రామానికి సేవ చేయడానికి వచ్చానని నక్క వాని గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోతుల వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ముందు ఉంటానని, గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. నమ్మకంతో ఓటు వేసి గెలిపించి గ్రామంలో అభివృద్ధికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ఉండి ఎప్పుడు ప్రజలలో ఉండే నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చాలని అందులోనే అసలైన సంతృప్తి ఉందని, ప్రజాసేవ చేయాలి అంటే అది సర్పంచ్ గా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు తనకు అందించి ప్రజలు ఓటు వేసి గెలిపించి మీ సేవకు నన్ను పాత్రుని చేయాలని కోరారు.

## గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కేసిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో బాల్నే రాజేష్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన బాల్నే రాజేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు ,రాష్ట్ర ,దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ తమ్ముడిగా రాజేష్ అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.